మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అంగన్వాడీ భవనాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ సంతోష్...

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త : అంగాన్వాడీ భవనాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అంగన్వాడీ భవనాల్లో పనుల పురోగతిపై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో ఎంపిక చేసిన అంగన్వాడీ భవనాలకు కలరింగ్ తో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. మండలాల వారీగా అంగన్వాడీ భవనాలలో పనులు ఎన్ని పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్ లో త్రాగు నీటితో పాటు మరుగుదొడ్డి పనులను పూర్తి చేయాలనీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీధర్, పంచాయతీ రాజ్ ఈ.ఈ విజయ్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

ఫిర్యాదులను పరిష్కరించటంలో నాణ్యత పాటించాలి : కలెక్టర్

వనవర్తి ప్రతినిధి ఆగష్టు 5 ప్రభాతవార్త : ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్‌తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూచిస్తూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం అవుతాయని ఒక నమ్మకంతో ప్రజావాణి కి ఫిర్యాదులు తీసుకొని వస్తారని నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అవసరం అయితే క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టవద్దని పరిష్కరించలేనివి ఉంటే అట్టి విషయాన్ని సదరు ఫర్యాదుదారుకు లేఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. నేటి ప్రజావాణి మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జడ్పిసిఈఓ యాదయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉన్నతాధికారులు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం 28 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆడిఓ రామ్‌చందర్, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

పాగుంట శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న డీఎస్పీ

కెటిదొడ్డి,ఆగస్టు 05 ప్రభాతవార్త : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన పాగుంట శ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల డీఎస్పీ సత్యనారాయణ దంపతులకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అదేవిధంగా దేవాలయ చరిత్రను డీఎస్పీకి తెలియజేశారు. అనంతరం స్వామి శేషవస్త్రం చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వామి వారి సన్నిధిలో డీఎస్పీ దంపతులు

స్వచ్ఛదనం పచ్చదనం.. పక్కాగా చేపట్టాలి

- పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- ఇంటి పరిసరాలు, చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీతో కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ ఛైర్మన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 05 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి చేపట్టిన స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమం ఈనెల 9 వరకు మహిళా స్వయం సహాయక సంఘాలు, యువత, గ్రామ పెద్దలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలో స్టేడియం గ్రౌండ్ నుండి స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీకి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. స్టేడియం గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా గుండా స్టేడియం గ్రౌండ్ వద్దకు చేరుకుంది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పారిశుద్ధ్యం,పచ్చదనం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు రోజువారి షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక ననుసరించి పనులు చేపట్టాలన్నారు. చెత్త, వ్యర్థాల తొలగింపు, దోమల నిర్మూలన, నాలాల క్లీనింగ్, చెరువుల సంరక్షణ, వన మహోత్సవంను చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం వలన పెరిగిన చెట్లు, పచ్చదనంతో పాటు మానవుడు జీవించడానికి ఆరోగ్యకరమైన వాతావరణం అందిస్తాయన్నారు. ఇంటిచుట్టు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేలా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇంటి దగ్గర వీధులు మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేసినతర్వాత ఇంటి నుండి చెత్తను వీధుల్లో, డ్రైన్‌లలో - మిగతా4లో..

మొక్కనాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి, ఎస్పీ జానకి

త్వరలోనే 3500 ఇండ్ల పంపిణీకి శ్రీకారం

- జడ్చర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాది
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- నియోజకవర్గంలో రూ.21.6కోట్లతో బీటీ రోడ్లకు శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త : జడ్చర్ల నియోజకవర్గానికి త్వరలోనే 3500ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని శంకరయపల్లి తండా నుంచి మాటుబండతండా వరకు రూ.కోటీ 74లక్షలు, బండమీదిపల్లి నుంచి శంకారాయపల్లి తండావరకు రూ.68లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో 13రోడ్లు 31కిలోమీటర్లు రూ.21.6కోట్లతో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే నియోజకవర్గంలోని ఎనిమిది 32కేవీ సబ్ స్టేషన్లు మంజూరు చేయించిన ట్లు వెల్లడించారు. జడ్చర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇండ్ల పంపిణీలో ఎవరైనా అవినీతి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులకే పథకాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని మూడో వార్డు పరిధిలో బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలోని వాటర్ ట్యాంక్ పక్కన బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజి, దేశవాలీ సతీష్, డ్రైవర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బాద్మి రవిశంకర్, నాయకులు పెద్ది వెంకటేశ్, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి కేజీబీవీ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం...

- ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారుల పర్యవేక్షణ పెంచాలి
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త: పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థులు కలుషిత ఆహారం తీసుకొని అస్వస్థకు గురైన సంఘటనపై ఆరా తీయడానికి పెంట్ల వెల్లి కేజీబీవీని కలెక్టర్ బదావత్ సంతోష్ సోమవారం పర్యవేక్షించారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాలను తెలుసుకొని రిపోర్టు చేయాలని డీఎంహెచ్ఓకు ఆదేశాలుజారీ చేశారు. ఘనటకు పూర్తిస్థాయి బాధ్యులైన కేజీబీవీ ప్రత్యేకాధికారిపై చర్యలు తీసుకోవాలని,కేజీబీవీలో పనిచేస్తున్న వంట సిబ్బందిని సైతం మార్చాలని ఆదేశించారు. వంటగదిని పరిశీలించి కలెక్టర్ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులతో, తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీలో వినియోగించిన బియ్యం, కూరగాయాలను మారుస్తూ కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థినులకు అందుతున్న మిషన్ భగీరథ స్వచ్ఛమైన తాగునీరు సదుపాయంతో పాటు ప్రత్యేకంగా ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఘనటకు బాధ్యులైన సిబ్బంది ప్రత్యేక అధికారిపై చర్యలు చేపట్టాలని డీఈఓను - మిగతా4లో..

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

చికిత్స పొందుతున్న విద్యార్థినులతో కలెక్టర్

కల్వకుర్తిని సస్యశ్యామలం చేస్తాం...

- రూ.178 కోట్లతో కేఎల్ఐ పెండింగ్ పనులను పూర్తి చేస్తా...
- రైతు సంక్షేమమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యం...
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి,ఆగస్టు05 ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో కేఎల్ఐ కాల్వల జలాలకు ఆయన పూజ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా కల్వకుర్తి ప్రాంతంలోని కాల్వల్లోకి నీళ్లు రావడం తో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ కల్వకుర్తి నియోజకవర్గంలో కేఎల్ఐ, పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా సస్యశ్యా మలం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచే స్తుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కేఎల్ఐ చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడమే తన ప్రధాన కర్తవ్యమన్నారు. గత ప్రభుత్వాలు చేయని పనిని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఏకకాలంలో రుణమాఫీని పూర్తి చేశార న్నారు. గత 15 సంవత్సరాలుగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్ పనులు పూర్తిచేసేందుకు తాను కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో 34000 ఎకరాలకు తాగునీరు అందిస్తామని ఇలాగే పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు 178 కోట్లు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో కేఎల్ఐ కాల్వలో పెండింగ్‌లోని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు సురేందర్‌రెడ్డి, జిల్లెల్ల రాములు, తోటపల్లి రాజేష్‌రెడ్డి, గోరటి శ్రీనివాసులు, ఆశాదీప్‌రెడ్డి, హరిష్‌రెడ్డి, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

కృష్ణమ్మ జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కార్మిక సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 05 ప్రభాతవార్త : జిల్లాలో నెలకొన్న పలు కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావుకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.ప్రధానంగా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు తక్షణం వారి అకౌంట్లలో వేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు అమలు పరిచి పర్మినెంట్ చేయాలని, ఈనెల ఎనిమిదో తారీఖు ఒకరోజు టోకెన్ సమ్మెను చేస్తున్న విషయమై కలెక్టర్‌కు, ఇంఛార్జి డిపిఓ డిప్యూటి స్పెషల్‌కలెక్టర్ రాంరెడ్డికి - మిగతా4లో..

సోమశిలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్,ఆగస్టు 05 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక క్షేత్రం సోమేశ్వరాలయాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మంత్రి జూపల్లి కోరారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి కాపాడుతాయని తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, రోడ్లను శుభ్రం చేయడం, మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించడం, ఇళ్లలోని చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు పంపడం వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. కృష్ణానదీ తీరాన శాస్త్రోక్తంగా కృష్ణమ్మకు మంత్రి జూపల్లి ప్రత్యేక పూజలు చేసి హారతిచ్చారు. అంతకు ముందు సోమేశ్వర స్వామివారిని మంత్రి జూపల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సోమశిల వద్ద పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలు, చేపట్టాల్సిన పనులు, అంచనాలు, ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో - మిగతా4లో..

ప్రత్యేక పూజలు మంత్రి జూపల్లి కృష్ణారావు

మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి

హాజరైన, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 5 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటిల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఆగష్టు 5 నుండి 9 వ తేదీ వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. 33 శాతంగా ఉండాల్సిన అటవీ చెట్లు కొట్టెయడం వల్ల గణనీయంగా పడిపోయింది అన్నారు. తద్వారా వనపర్తి జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదని చెప్పారు. పశ్చిమ కనుమల్లో అటవీ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలకు కృష్ణ నది ప్రవాహం వస్తుందన్నారు. నల్లమల్ల అటవీప్రాంతంలో చాల వరకు చెట్లు నరికివేయడం వల్ల ఇక్కడ వర్షాలు లేవన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటిల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో 5 రోజుల పాటు - మిగతా4లో..

చెట్టు నాటి నీళ్ళు పోస్తున్న డాక్టర్ చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్

నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుంది

- ఇంటింటా ఇన్నోవేటర్ వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలి
- ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడు గ్రౌండ్ లో ఆవిష్కరణకు
- స్టాల్ కేటాయిస్తాం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 5 ప్రభాతవార్త : ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడు గ్రౌండ్‌లో ఎంపిక అయిన ఆవిష్కరణకు ఒక ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం ప్రజావాణి అయిన ఆ అంతరం జిల్లా అధికారులకు సూచిస్తూ మనం చేసే రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఏదైనా సమస్యను తక్కువ ఖర్చుతో కానీ కొత్త విధానంతో కానీ ఒక పరికరంతో లేదా ఒక ఆలోచనతో సులువుగా పరిష్కరించడాన్నె ఆవిషకరణ అంటారని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను గుర్తించి ఆవిష్కర్తలకు ప్రభుత్వం ద్వారా మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి వారికి ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇంటింటా ఎన్నో వేటర్ అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో - మిగతా4లో..

ప్రజావాణిలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

రేపు ఎంవీఎస్ కళాశాలలో ఉద్యోగ మేళా..

- 2019నుంచి2024డిగ్రీ ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు అర్హులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి వద్ద గల ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతీ తెలిపారు. ఎంవీఎస్,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే మేళకు మహబూబ్‌నగర్‌తోపాటు ఇతర జిల్లాల విద్యార్థులు హాజరుకావొచ్చని తెలిపారు. 2019నుంచి 2024వరకు డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ టెన్త్, ఇంటర్, డిగ్రీ, సర్టిఫికెట్స్‌తోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని ప్లేస్‌మెంట్ అధికారి జి రంగసూర్యనారాయణ సూచించారు. మేళాలో టెక్ మహీంద్ర,ముత్తూట్ ఫైనాన్స్,స్పందన, టీం లీజ్ లాంటి కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని, జీతం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలి...

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చెయ్యాలని జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి 12 ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వీకరించారు. అనంతరం సంభందిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు సంబందించి -08, గొడవలకు సంబందించి -02, మిస్సింగ్ కేసుకు సంబందించి -01 పంటను నాశనం చెయ్యటం గురించి -01, ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

దేవరకద్ర,ఆగస్టు 05 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌లో వెంకటేశ్ తండ్రి మిఠాయి రాములు అనారోగ్యం కారణంగా మృతిచెందారు.మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకొన్న జీకేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కోన రాజశేఖర్ సోమవారం ఆ గ్రామానికి వెళ్ళి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి ఆదేశ నుసారం రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు.దేవరకద్ర ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి ఆదేశ నుసారం పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.అందులో భాగంగానే ఈ ఆర్థికసహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటేశ్,తాడికొండ అంజనేయులు,కథలయ్య,పాశం శ్రీను,ఆవుల మాధవులు,వడ్డెరిజు,ఖాజా,పాషా,అంజనేయులు రామచంద్రయ్య,రాజు,నాగరాజు పాల్గొన్నారు.

దోమల నివారణ కొరకు కొత్త స్ప్రేయింగ్ పంపులు

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నందు 37 వార్డులలో కాలువలపై మలతిన్, యాంటీ లార్వా దోమల నివారణ కొరకు కొత్త స్ప్రేయింగ్ పంపులను ప్రత్యేకంగా తెప్పించి మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, మున్సిపల్ కమిషనర్ దశరథం చేతుల మీదుగా శానిటేషన్ కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతివార్డులలో ప్రజలందరూ కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, విషజ్వరాలు తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల మురికి నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని గద్వాల ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను, శ్రీరాములు, మున్సిపల్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్లు శానిటేషన్ లేబర్స్ తదితరులు ఉన్నారు.

ఏపీ రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు

తెలిపిన గద్వాల ఆర్యవైశ్య సంఘం నాయకులు

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ జన్మదినం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేసినట్లు అధ్యక్షులు ఆలూరు తెలిపారు. బిలకంటి రాము, ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, కోశాధికారి బిలకటి సురేష్ కుమార్,ఉపాధ్యక్షులు సి.వెంకటేశ్,బోయిల గూడెంప్రకాశ్,కౌన్సిలర్ సి.నాగలత,రామకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు బాణాల వెంకటరమణ , గద్వాల వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నరహరి, హనుమంతయ్య, రైస్ మిల్ సంఘం గార్లపాడు సుదర్శన్, గౌడంపల్లి నాగరాజు, సి.సాయి ప్రకాశ్, గద్వాల ఆర్యవైశ్యులు గద్వాల మున్సిపల్ కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, 6వ వార్డు కౌన్సిలర్ సి.నాగలత, రామకృష్ణ, కర్నూలు టీజీ భరత్ గోశాలలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనదని కౌన్సిలర్ శ్రీనివాసులు తెలిపారు.

కేరళ వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

అమరచింత ఆగష్టు 5 ప్రభాతవార్త : కేరళ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వేలాదిమంది నిరాశ్రయులైన వారిని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, బి వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, అజయ్, బుచ్చన్న డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులు సహాయ నిధి కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో భగత్ సింగ్ విగ్రహం నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ఉన్న వ్యాపారస్తుల షాపుల దగ్గరికి వెళ్లి విరాళాలు సేకరించారు. కేరళ లో వరద బీభత్సం వల్ల అనేకమంది వరదల్లో చిక్కుకొని మరణించారని వారి కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్నామని ప్రజలు వ్యాపారస్తులు మానవత్వంతో ఆదుకోవాలని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వరద బాధితులకు విపత్తు సహాయ నిధి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు, ఫయాజ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలపై తల్లులకు అవగాహన

మల్దకల్ ఆగష్టు 5 ప్రభాతవార్త: మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ అంగన్‌వాడి సెంటర్లలో సోమవారం తల్లులకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు తల్లిపాలపై ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ప్రతి పుట్టిన బిడ్డకు పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలి అన్నారు. ఈ ముర్రుపాల వల్ల పిల్లలకు శ్రేష్టమైన , ఆరోగ్యకరమైన స్థాయిలో ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, 1వ సెంటర్ వెంకటేశ్వరమ్మ, 2వ సెంటర్ సువర్ణమ్మ, ఏఎన్ఎం గౌసియా, ఆయాలు, ఈడిగి పద్మమ్మ, మల్లక్క, మల్లమ్మ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8న పీయూలో జాతీయ వెబినార్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఈనెల 8న పాలమూరు యూనివర్సిటీలో జాతీయ వెబినార్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు పాలమూ రు యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ వెబి నార్ బ్రోచర్‌ను రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈనెల8న ఆర్థిక సాధికారత,కేరీర్ అవకాశాలు ఆర్థిక భద్రత అవగాహన కార్యక్రమం అనే అంశంపై ఒక రోజు వెబినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యవక్తగా సెబీ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ సూర్యకాంత శర్మ, కార్యక్రమంలో బిజినెస్ మేనేజఖమెంట్ విభాగం అధ్యాపకు లు, కన్వీనర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నాగసుధ, జావిద్, విజయ్ పాల్గొన్నారు.

కర్నూలు బ్యాంకులో తీసుకున్న రుణమాఫీని తక్షణమే మాఫీ చేయాలి

అలంపూర్ నియోజకవర్గ రైతులు ఆందోళన

బిఆర్ఎస్ నాయకుల డిమాండు

కలెక్టర్ కార్యాలయం ఎదుట, రైతుల ధర్నా

ధర్నా చేస్తున్న రైతులు, బిఆర్ఎస్ నాయకులు

గద్వాల, ఆగష్టు 5 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గ రైతులు కర్నూల్‌లోని బ్యాంకులలో తీసుకున్న రుణమాఫీని తక్షణమే మాఫీ చేయాలని బిఆర్ఎస్ నాయకులు పల్లెపాడు శంకర్ రెడ్డి, హనుమంతు నాయుడు, పల్లయ్యలు డిమాండు చేశారు. మేనిఫేస్టోలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందన్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని రైతుల రుణమాఫీ చేయకుంటే రైతుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరిక చేశారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం లో భాగంగా ప్రజావాణిలో ఉన్న కలెక్టర్‌కి రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లెపాడు శంకర్‌రెడ్డి, ఆత్మలింగారెడ్డి, కురువ పల్లయ్య, బాస్ హనుమంతు నాయుడు, మస్తాన్ మాదిగ వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పల్లెపాడు, శంకర్ రెడ్డి, కురువ పల్లయ్య మాట్లాడుతూ అలంపూరు నియోజకవర్గంలోని పల్లెపాడు, చండూరు, ఇటిక్యాల జల్లాపురం, పుల్లూరు బోరవెల్లి జింకలపల్లి గ్రామాల రైతులు ధర్నాలో పాల్గొన్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలోని గ్రామాల రైతులు అనగా కొంతమంది చాలాకాలంగా కర్నూల్లో నివాసం ఉంటూ అక్కడ ఉన్న బ్యాంకులలో నుతీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కూడా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారికి రెగ్యులర్‌గా రైతుబంధు వేయడం రుణమాఫీ కూడా చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అక్కడ వాళ్లకు మాఫీ చేయకుండా ఆ రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. తక్షణమే వారికి కూడా రుణమాఫీ చేయాలని, పెద్ద ఎత్తున కలెక్టరేట్లో నిరసన చేపట్టి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. రుణమాఫీ చేయని పక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రైతు రుణమాఫీ విషయంలో కర్నూల్‌లో ఉన్నటువంటి అలంపూరు నియోజకవర్గ గ్రామాల తెలంగాణ రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ ఎక్కడ

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

తీసుకున్న మాఫీ చేస్తా అన్న ముఖ్యమంత్రి ఈనాడు మాకు ఎందుకు చేయడం లేదని రైతులు ప్రశ్నించారు. మేము కూడా తెలంగాణ రైతులమే మాకు న్యాయం జరగాలన్నారు. రుణమాఫీ జరగనిచో ఆత్మహత్యయే శరణ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బీమపల్లి రాముడు, నాగేంద్రం, కృష్ణయ్య నాయుడు, సూర్యగౌడ్, సత్యరెడ్డి, శ్రీరాములు, గోపాల్‌రెడ్డి, శేషన్న, కురువ చిన్న కృష్ణయ్య, డిష్ బీసన్న, ఆంజనేయులు, నర్సింహులు, వెంకటస్వామి, అంగటి బసవరాజు, కామేష్, తిరుమలేశ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేనేత జాతీయ దినోత్సవంలో పాల్గొనండి

గద్వాల , ఆగష్టు 5 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని చేనేత/ఉన్ని/సిల్క్/ సహకార సంఘాల అధ్యక్షులు మాస్టర్ వీవర్స్ అందరూ ఈనెల 7వ తేది జరగబోయే జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా చేనేత మరియు జౌళిశాఖ అధికారి పి.గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి ఉదయం 10 గంటలకు నిర్వహించు ర్యాలీని జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు జెండా ఊపి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులందరు చేనేత వస్త్రములను ధరించి ర్యాలీతో పాల్గొనవలసిందిగా కోరారు. చేనేత వస్త్రముల వాడకము, చేనేత కళలను ప్రోత్సాహించడం, వారసత్వ సంపదను కాపడటం గురించి ప్రజలందరికి తెలుపనున్నట్లు ఆయన చెప్పారు. చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులకు, చేనేత రంగంలో ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన చేనేత కార్మికులకు సన్మానం చేయనున్నట్లు వ్యాసరచన, ఉపన్యాసం, దుస్తుల పోటీల్లో గెలుపొందిన స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా జిల్లాలో గల గవర్నమెంట్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలకు ఫ్యాషన్ ను షో ఐడిఏసి నందు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి అదే రోజు బహుమతులను ప్రముఖుల చేతి మీద అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 7వ తేదీన జరగబోయే జాతీయ చేనేత దినోత్సవం ను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

శ్రావణమాస విశేష పూజలు ప్రారంభం

- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు - అఖండ దీపారాధనలు ప్రారంభం

వీరప్పయ్యదేవస్థానంలో గంగపూజకు వెళ్తున్న భక్తులు

దేవరకద్ర ఆగస్టు 05 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలోని వివిధ దేవాలయాలలో సోమవారం శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మండలంలోని ఆయా దేవాలయాలలో శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలను అత్యంత ఘనంగా, సాంప్రదాయ రీతి లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడా ది కూడ ఆయా దేవాలయాలలో శ్రావణమాస విశేష పూజలు ప్రార ం భమయ్యాయి. దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య దేవస్థానంలో శ్రావణ మాస విశేష పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దే వాలయంలో ముందుగా జలపూజ నిర్వహించారు. అలాగే సస్నాయి వా యిధ్యాలు,పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణల మధ్య దేవస్థానంలో ప్రధిక్షణలు నిర్వహించారు. అనంతరం దేవస్తానంలో అఖండ దీపారాధన పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూజారులు నాగరాజు,నాగభూషణ్‌లతో పాటు భక్తులు,పట్టణప్రజలు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వాసవిమాత ఆలయంలో.. శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారిదేవస్థానంలో శుక్రవారం శ్రావణమాస విశేష పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకుడు హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి,జిల్లా విశ్వహిందూపరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య,జిల్లా అర్యవైశ్య మహిళాసఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే పుట్టపల్లిలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో కూడ శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కౌకుంట్ల, పేరూర్.గోపన్‌పల్లి,గద్దెగూడెం,జిన్నరాల,దోకూర్,లక్ష్మీపల్లి,బస్వాయపల్లి గ్రామలలోని వివిధ దేవాలయాలలో కూడ శుక్రవార ం శ్రావణమాస విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమాలలో ఆయా గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యతగా గుర్తించాలి: కమిషనర్

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్ ఆగష్టు 5 ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణను తమ బాధ్యతగా గుర్తించాలి అప్పుడే పర్యావరణాన్ని కాపాడగలిగిన వారమవుతామని ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని కొత్త మున్సిపాలిటీ కార్యాలయం నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ గుర్తిస్తేనే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించిన వారమవుతామని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పరిశుభ్రతను కాపాడేందుకు మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ చైర్పర్సన్ తదితరులు మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటుగా మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,వార్డు కౌన్సిలర్లు అశ్విని కుమార్ ,యాదమ్మ ,రామకృష్ణ ,చిన్నయ్య తదితరులతో పాటుగా మున్సిపల్ పాలక సిబ్బంది ఆర్పీలు, వైద్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను, చైర్మన్‌ను కలిసిన నూతన మున్సిపాలిటీ కమిషనర్

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఇటీవలే గద్వాల మున్సిపల్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన కమిషనర్ దశరథం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ అభివృద్ధి కోసం అన్ని విధాల తమ వంతు సహకారం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి , రామకృష్ణ శెట్టి, దౌలు, రిజ్వాన్, కృష్ణ, సుధాకర్, బంగి సుదర్శన్, నాయకులు మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

పెబ్బేర్ టౌన్ ఆగష్టు 5 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపాలిటీ 1వ వార్డ్‌కు చెందిన కే.శే మధు గడిచిన 2 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంతాప దినాల ఖర్చుల నిమిత్తం 5000/- స్థానిక నేతలకు ఇవ్వగ, ఇట్టి ఆర్థిక చేయూతను మృతుని ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నేతలు అందజేశారు, ఈ కార్యక్రమంలో టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు సిద్ధ అశోక్, యువనాయకులు రాజు, గణేష్ మహిళా నాయకులు బొజ్జలమ్మ, భారతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు ఆర్థిక చేయూత

వీపనగండ్ల ఆగష్టు 5 ప్రభాతవార్త : సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయ నిధి సేకరణ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. 3,600 రూపాయలు నిధి సేకరించడం జరిగింది. ఈ డబ్బులు కేరళ వరద బాధితులకు పంపిస్తామని సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కూడా అక్కడున్న వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని విపత్తు సహాయనిధి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వరద బాధితులకు సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మండల కమిటీ సభ్యులు ఆశన్న, ఈశ్వర్, నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, బత్తుల రాముడు, రామకృష్ణ, రామన్ గౌడ్, రామకృష్ణ, వెంకన్న, రఘు, గ్రామ రైతులు, నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

వీరప్పయ్య దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ

దేవరకద్ర,ఆగస్టు 05 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సోమవారం భక్తులకు దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే బ్యాండురాములు,సులోచన దంప తుల అధ్వర్యంలో ఈ అన్నప్రసాద వితవిరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్‌లో నిలకడగా నీటిమట్టం

- ఆయకట్టుకు కొనసాగుతున్న నీటిసరఫరా

దేవరకద్ర,ఆగస్టు 05 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో సోమవారం నీటిమట్టం నిలకడగా ఉంది.జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగుతుంది.అలాగే ప్రాజెక్టునుండి ఆయకట్టుకు నీటిసరఫరా కొనసాగుతుంది.దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం నిలకడగా ఉంది.ప్రాజెక్టులో నీటిమట్టం 16.8 ఫీట్లు ఉంది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

పూజల ఖర్చును ముందుకు వచ్చిన భక్తులు

దేవరకద్ర,ఆగస్టు 05 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాంలో సోమవారం శ్రావణమాసం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశేషమాసం సందర్భంగా నెలరోజుల పాటు అమ్మవారి పూజలకు కావలసిన పూజా సామాను,నైవేద్యం,పూజా ద్రవ్యాలు, ప్రసాదమునకు అయ్యేటటువంటి ఖర్చును స్థానికులైన కొండ విజయలక్ష్మి,పార్వతయ్యల జ్ఞాపకార్థం వారి కుమారుడు కొండ రాధాఅరుణ్‌కుమార్ దంపతులు గుడికి ఇవ్వడం జరిగింది.

తల్లిపాలు పట్టించి పిల్లలకు శక్తినిద్దాం...

ఇటిక్యాల ఆగష్టు 5 ప్రభాతవార్త : బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించి పిల్లలకు శక్తినిద్దామని తల్లిపాల వల్ల బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివని మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ పరమేశ్వరి గ్రామ ఏఎన్ఎం ఎలిజబెత్ లు గర్భిణి బాలింతలకు వివరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఇటిక్యాలలో అలాగే శనగపల్లి గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతపై వివరిస్తూ తల్లి పాల వల్ల బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లులకు కలిగే లాభాలు అలాగే బిడ్డకు కలిగే ప్రయోజనాలపై గర్భిణీ బాలింతలకు వాటి ప్రాధాన్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ పరమేశ్వరి, ఏఎన

నూతన సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.ఆనంద్

నూతన సబ్ రిజిస్టార్ బి.ఆనంద్‌ను సన్మానిస్తున్న దస్తావేజు లేఖర్లు

కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త: సబ్ రిజిస్ట్రార్ల సాధారణ బదిలీల్లో భాగంగా కల్వకుర్తిలో సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహించిన టి.సింధూజయాదవ్ హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లారు. హైదరాబాద్‌లోని అజాంపూరలో సబ్ రిజిస్టర్‌గా బాధ్యత నిర్వర్తిస్తున్న బి.ఆనంద్ సోమవారం కల్వకుర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి విచ్చేసిన సబ్ రిజిస్ట్రార్‌ను కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం దస్తావేజు లేఖర్లు సబ్‌రిజిస్ట్రార్‌తో పరిచయం చేసుకొని పుష్పగుచ్ఛం అందించిశాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ బి.ఆనంద్ మాట్లాడుతూ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది, దస్తావేజు లేఖర్లు అందరు కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉండి పనిచేసుకోవాలని పిలుపునిచ్చారు.క్రయవిక్రయదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కార్యాలయ సమయంలో పూర్తిగా అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తానన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, విజయలక్ష్మి, సిబ్బంది తుమ్మ స్వప్న, అజ్జు, సిరియాల్, శివతో పాటు దస్తావేజు లేఖర్లు తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వెల్దండ, ఆగస్టు05 ప్రభాతవార్త: వెల్దండ మండలం ఎంజీ కాలనీ తాండ గ్రామ పంచాయతీ జ్యోతనాయక్ తాండ శివారులో గుర్తు తెలియని కుల్లి పోయిన మగ మనిషి శవాన్ని తండా వాసులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి ఎస్ఐ కురుమూర్తి చేరుకొని శవాన్ని పరిశీలించి గ్రామ పంచాయతీ కార్యదర్శి నందకిశోర్ ఆధ్వర్యంలో పంచానామ నిర్వహించి కల్వకుర్తి ఆసుపత్రి వైద్యులను పిలిపించి సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు.పోస్టుమార్టం అనంతరం గ్రామ కార్యదర్శి నందకిశోర్‌కు శవం అప్పగించడంతో గ్రామ స్మశాన వాటికలో ఖననం చేసి నట్లు తెలిపారు. మృతుడు గత 10 రోజుల నుంచి పోతేపల్లి, ఎంజీ కాలనీల్లో తిరుగుతూ కనిపించాడని తండా వాసులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారుగా 60 వరకు ఉంటుందని తెలిపారు. గ్రామకార్యదర్శి నందకిశోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన జంగిలి మొగు లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎమ్మె ల్యే జైపాల్‌యాదవ్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిం చారు. కార్యక్రమంలో మృతురాలి కుమారుడు జంగిలి ప్రసాద్, చల్లా మధు సూదన్‌రెడ్డి, జంగిలి యాదగిరి, ఆనంద్, పోలే ఆశోక్, ప్రవీణ్, యాదగిరి, రవికుమార్, శ్రీను ముదిరాజ్ శేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త: వెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దొబ్బల చెన్నయ్య మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సోమవారం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, నాయకులు శేఖర్, జగన్, రాములుయాదవ్, చందునాయక్, అజీమ్, రవి, కిరణ్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

గర్భిణీలకు శ్రీమంతాలు

ఉప్పునుంతల,ఆగస్టు 05 ప్రభాతవార్త: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని దేవదారికుంట తండాలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ బిపాషా మాట్లాడుతూ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, తల్లిపాల శ్రేయస్కరమని గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలు ఐరన్ మాత్రలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషాతోపాటు పంచాయతీ కార్యదర్శి చందు, అంగన్‌వాడి కార్య కర్తలు సోనమ్మ,పద్మ, మాజీ ఉపసర్పంచ్ జైపాల్, రతన్‌సింగ్, బాలు, పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి,గర్భిణీ బాలింతలు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

మాగనూరు, ఆగస్టు 05 ప్రభాతవార్త: కేరళ రాష్ట్రం వాయినాడ్ జిల్లాలో భారీ వర్షాలు కొండచరయలు విరిగి పడి గ్రామ గ్రామాలే కనుమరుగయ్యాయి. ఇప్పటి దాకా నాలుగు వందల మంది చనిపోయారు. అలాంటి కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో విరాళాలు సేకరించి బాధిత కుటుంబాలకు రూ.7563 విరాళాల సేకరణ చేసినటు వాటిని వారికి అందజేయనున్నట్లు తెలిపారు. విరాళాలు ఇచ్చిన వారికి ఆయనధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులువాకిటి వెంకటయ్య, ఎస్. ఆంజనేయులు, బ్యాగరి నర్సింలు,పుంజనూరుబాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు నయీం, కె.నర్సింలు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు పనుల పరిశీలన

మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త: మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టె నర్సిరెడ్డి విగ్రహ ఏర్పాటు పనులను సోమవారం బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. స్థానిక పెద్ద చెరువు వద్ద గల మిని ట్యాంక్ బండ్‌పై త్వరలోనే విగ్రహావిష్కరణ చేయనున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జుట్ల చిన్న హన్మంతు తెలిపారు. గతంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం ఉండగా, 167వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విగ్రహాన్ని అక్కడి నుండి మిని ట్యాంక్ బండ్‌పైకి మారుస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జుట్ల శంకర్, జుట్లసాగర్, జగ్గలి తాయప్ప పాల్గొన్నారు.

సింగిల్‌విండో కార్యాలయంలో కిక్కిరిసిన రైతాంగం

ఉప్పునుంతల,ఆగస్టు 05 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతాంగానికి రైతు రుణమాఫీ రెండు విడతలుగా ప్రకటించడంతో బ్యాంకుల వద్ద రైతులు కిక్కిరిసి పోతుంది. మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్ విండో) కార్యాలయం వద్ద రైతులు భారీగా మోహరించారు. రుణమాఫీ వచ్చిన ప్రతి రైతు తిరిగి రుణాలు పొందేందు కు బ్యాంకు వద్దకు వచ్చి తమ తమ విన్నపాలను బ్యాంకు సిబ్బందికి విన్నవించుకుంటున్నారు. రైతులు తీసుకునే రుణాల డాక్యుమెంట్లు తయారు చేయడంలో బ్యాంకు సిబ్బంది నిమగ్నం కాగా, తమకు రుణాలంది వాళ్లను, డాక్యుమెంట్లు పూర్తయిన వారు రుణాలు పొందేం దుకు వారి వారి పాస్ పుస్తకాలు తీసుకెళ్లేందుకు సోమవారం భారీగా తరలివచ్చారు.దీంతో సంఘ సీఈఓ రవిందర్ రావు సమయస్ఫూర్తితో సిబ్బందికి ఎప్పటికప్పుడు సలహాలు సూచన అందిస్తూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. రైతులు భారీగా తరలిరావడంతో ఎప్పటిక ప్పుడు రైతులకు వారి వారి పాస్ పుస్తకాలు అందజేస్తూ అచ్చంపేట పట్ట ణంలోని జిల్లా సహకార బ్యాంకుకు వెళ్లి డబ్బు తీసుకోవాలని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు రైతులకు అవగాహన కల్పించారు.దీంతో

రైతులకు బ్యాంక్ పాస్ పుస్తకాలు అందజేస్తున్న డిసిసిబి డైరెక్టర్

రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, సంఘ సీఈఓ రవిందర్‌రావు చేస్తున్న కృషి అభినందనీయమని రైతులు వారిని అభినందించారు. కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికి రైతులకు వెనువెంటనే పనిచేస్తూ వారిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా బ్యాంకు సిబ్బంది మల్లయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, శంకర్, వెంకటరమణ,రజిత, శోభ, రాముడు, కాశన్న, చిన్ను రైతులకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు.రీ షెడ్యూల్ పొందే ప్రతి రైతుకు వచ్చిన వెంటనే వారిబ్యాంకు ఖాతా పాస్ పుస్తకాలు వెంటనే అందజేసి అచ్చంపేట పట్టణంలోని జిల్లా సహకార బ్యాంకు వద్ద డబ్బులు డ్రా చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు.మొత్తం మీద ఉప్పునుంతల సహకార బ్యాంకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. లక్ష్మయ్యచారి,తాడూరు కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మాచర్ల సాయి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల బిసిసెల్ అధ్యక్షుడు మడ్డి తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

■స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ■నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటిల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల భారిన పడకుండా కాపాడుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లి, నాగర్‌కర్నూల్ పట్టణంతో పాటు బిజినపల్లి గ్రామంలో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. గ్రామాల్లో మున్సిపాలిటిల్లో ప్రతి రోజు చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇండ్లలో,

మొక్కలు నాటి నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీ మాటిచ్చారు.. ఎమ్మెల్యే హామీ నెరవేర్చారు

◆ బాధిత కుటుంబానికి జీవనోపాధి చూపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 05 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రైతు కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం నేరవేర్చారు. వివరాల్లోకి వెళితే... కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గత కొంత కాలం క్రితం కుమ్మరి చంద్రయ్య అనే రైతు అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్నాడు.అసెంబ్లీ ఎన్నికల్లో రైతు కుమ్మరి చంద్రయ్య కుటుంబాన్ని రాహుల్‌గాంధీ పరామర్శించారు. రాహుల్‌గాంధీ సూచన మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మృతుడి కుటుంబానికి ఉపాధి కల్పిస్తానని అధినేత సమక్షంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సోమవారం మృతుడు కుమ్మరి చంద్రయ్య భార్య తిరుపతమ్మ, కొడుకు నితిన్‌లకు రూ.3.50లక్షలు విలువ చేసి ఆటోను అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నితిన్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మా కుటుంబాన్ని పరామర్శించడం ఎప్పటికి మరిచిపోలేనని, ఇచ్చిన మాట ప్రకారం తన కుటుంబానికి జీవనోపాధి కోసం ఆటో అందించిన ఎమ్మెల్యే

నూతన ఆటోను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయి జాతీయ స్థాయి నేత రాహుల్‌గాంధీతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించడానికి ప్రొత్సహించిన గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, గోరటి శ్రీనివాసులు, కాయితీ ఆశాదీప్‌రెడ్డి, జిల్లెల్ల రాములు,రవిగౌడ్,బాల్‌జంగయ్య, మహేందర్, మొక్తుల బాల్ జంగయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థులు

మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త: ఇటీవల నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంటలో గల మహాత్మా జ్యోతిబాపూలె బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని, తమ అసమాన క్రీడా ప్రతిభను కనబరచడం ద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. పాఠశాలకు చెందిన ఆరుగురు బాలికలు మానస, అలేఖ్య, నందిని, కళ్యాణి, మేఘన, మౌనికలు త్వరలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను శాలువాలతో ఘనంగాసన్మానించి, ప్రత్యేకంగ అభినందించారు. ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, పీఈటి రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



ఉట్కూర్,ఆగస్టు 05 ప్రభాతవార్త : మండ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తహసీ ల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గత ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానుఫాక్ట్‌లో పొందు పరిచిన విషయాలపై వారు చెప్పి ఐదు విష యాలు మొట్టమొదటి దళితులకు 12 లక్షలు ఇస్తానని దళితబందు రెండ వది ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, మూడవది ఎస్సీ కార్పోరేషన్లు పునర్నిర్మాణం చేయాలని అదే విధంగా నాలుగోది ఎస్సీ సబ్‌ప్లాన్ 750 కోట్లు కేటాయించాలని ఐదవది అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం ఏర్పడే ఎనిమిది నెలలైనా ఈ ఐదిట్లో ఏ ఒక్క పథకం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట లేదు. కావున భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబేద్కర్,ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి విజయ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గోపాల్, సీనియర్ నాయకులు ఆశప్ప, డీలర్ లక్ష్మణ్, కౌన్సిలర్ రమేష్ మహదేవ్, ఉట్కూర్ మండల ప్రధాన కార్యదర్శి కొక్కు మల్లేష్ 50 మంది కార్యకర్తలతో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఉట్కూర్,ఆగస్టు 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ప్రత్యేక అధికారి స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఐదు రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల గురించి అందరికి చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు ఇదివరకే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాల బోధన గురించి తెలుసుకున్నారు.

గోనెల రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్,ఆగస్టు 05 ప్రభాతవార్త: రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్‌ను ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి పరామర్శించారు. గత వారం రోజుల క్రితం రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ గోనెల లింగయ్య మృతి చెందడంతో సోమవారం గోనెల రమేష్ ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. గోనెల రమేష్‌ను ఎమ్మెల్యేతో పాటు పరామర్శించిన వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య, వనపర్తి నరహరి, విక్రంరెడ్డి, రమేష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, చెన్నయ్య, అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి రూరల్ ఆగష్టు5 ప్రభాతవార్త: కొత్తకోట మండలం రామనంతపురం గ్రామంలో అతి పురాతనమైన స్కూల్ భవనాన్ని గ్రామపంచాయతీ తీర్మానం తీసుకోకుండా భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం ప్రజావాణి లో పిర్యాదు చేశారు. మా గ్రామంలో రాజరామేశ్వరరావు పాఠశాల కోసం భవనాన్ని నిర్మించారని అట్టి భవనంలో కొన్ని ఏండ్లు పాఠశాల కొనసాగిందని గుర్తు చేశారు. గ్రామానికి చెందిన కొందరు గ్రామపంచాయతీ అనుమతి కానీ విద్యాధికారుల దగ్గర నుండి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వారి స్వలాభం కోసం పాఠశాలభవనాన్ని కూల్చి వెయ్యడంజరిగిందని వివరించారు.అతి పురాతనమైన భవనానికి సంబంధించిన రాతిని స్వాధీనం చేసుకొని కూల్చేసిన స్థలాన్ని కబ్జా కాకుండా అదే రాతితో ప్రహరీగోడను నిర్మించాలని పిర్యాదు ద్వారా కలెక్టర్‌ను కోరారు. అలాగే భవనాన్ని కూల్చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన
మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు

పెద్దమందడి ఆగష్టు 5 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నేషనల్ జావలిన్ డే సందర్భంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జులై 29 వ తేదీన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. అండర్ 20 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగులో ధనరాజ్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో 400 మీటర్ పరుగులో భారతి ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో 100 మీటర్ పరుగులో ఎం.ఏ పర్వేజ్ ప్రథమ స్థానం, మహిళల విభాగంలో 100 మీటర్, 400 మీటర్ పరుగులో ఎస్ సంతోష్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలు ఈ నెల 7వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్‌స్టేడియంలో జరగబోయే జావలిన్ డే పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో కళాశాలకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ రాజశేఖర్, ఓఎయం డాక్టర్ షహనాజ్, ఫిజికల్ డైరెక్టర్ మహేషలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 5 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్, ఐపీఎస్ ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్.పి రామదాసు తేజోపత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. సోమవారం నాడు జిల్లా నలుమూలల నుండి మొత్తం 09 ఫిర్యాది దారులు రావడం జరిగినది భూ తగాధా ఫిర్యాదులు 09.

అల్ ఇండియా మిల్లి కౌన్సిల్ మీటింగ్‌లో పాల్గొన్న గద్వాల ముస్లిం మత పెద్దలు

గద్వాల ఆగష్టు 5 ప్రభాతవార్త: న్యూ ఢిల్లీలో రఫీ మార్గ్‌లో ఉన్నటువంటి కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా, స్వీకర్ హాల్ లో సోమవారం జరిగిన అల్ ఇండియా మిల్లి కౌన్సిల్ మీటింగ్ లో గద్వాల మత పెద్దలు పాల్గొన్నారు. కాంట్యూషనల్ రైట్స్ ఆఫ్ మైనారిటీస్ ఇన్ ఇండియా పై సదస్సులో ముస్లింమత పెద్దలుమత్లూబ్ హుస్సేన్, ఫయామ్ మౌలానా.అతీక్‌ఉర్‌రహమాన్ తదితరులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలోనిముస్లింఎంపిలు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 5 లక్షల విరాళం

మక్తల్,ఆగస్టు05 ప్రభాతవార్త: పట్టణంలోని పురాతన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునర్నిర్మాణానికై పట్టణానికి చెందిన డా. మాధవ రావు రూ.5 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ కమిటి అధ్యక్షులు శ్రీరామ్‌కు ఈ మొత్తాన్ని నగదు రూపంలో అందించారు. ఆలయ అభివృద్ధికి తన దాతృత్వాన్ని చాటుకున్న మాధవరావును శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కావలి శ్రీహరి, కట్ట సురేష్, వాసవి రాము, కర్నె గోపి, కావలి ఆంజనేయులు, తిరుపతి, నర్సింలు, శివాజీ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పెంచడం మనందరి బాధ్యత

లింగాల,ఆగస్టు 05 ప్రభాతవార్త : గ్రామాల్లో మొక్కలు నాటి పెంచడం వల్ల పర్యావరణ పచ్చగా ఉంటుందని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు పద్మనపల్లి, అంబట్‌పల్లి, అవుసలికుంట, సూరపూర్ గ్రామాల్లో పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అంతక

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల ఆగస్టు5 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం అలంపూర్ నియోజకవర్గంలోని మనోపాడు మండలంలోని పలు గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు జల్లాపురం గ్రామానికి చెందిన ఉమాకు 3 లక్షల 75 వేలు సయ్యద్ షేక్షావలికి 54 వేలు అదే గ్రామానికి చెందిన లావణ్య దేవరాజు.అంజనమ్మ పదమ్మకు చెక్కులు మంజూరు కాగా వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే విజయుడు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు.అలాగే బోరవెల్లి మనకు చెందిన సుధా కారరు కృష్ణయ్యలకు చెక్కులను అందించారు.అలాగే నారాయణపురం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా శ్రీనివాస్ శివన్నలకు కూడా ఎమ్మెల్యే విజయుడు చెక్కులను అందజేశారు.అమరవాయి మానవపాడు మండల కేంద్రం గోకులపాడు చంద్రశేఖర్ నగర్. మద్దూరు గ్రామాలలో పలుపురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఇంటికి వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. అంతేకాక చంద్రశేఖర్ నగర్ కు చెందిన నరసింహ అనే వ్యక్తి మూడు రోజుల క్రితం మృతి చెందగా విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జల్లాపురం గ్రామానికి చెందిన చిన్నారెడ్డి ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి బాధితుని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కోట్ల అశోకరెడ్డి, రఘురెడ్డి, మత్స్యశాఖ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, నాయకులు ప్రకాష్‌గౌడ్, కాంతారెడ్డి, దామోదర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కర్ణసింహారెడ్డి, వెంకట్రాములు, ఆశన్న, ఏసన్న, రవి ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటి ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 9వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి పాలమూరు చౌరస్తా వరకు మున్సిపాలిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పాలమూరు చౌరస్తాలో మానవహారం నిర్వహించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌ఎడ్మ సత్యం, ఆర్డీఓశ్రీనివాస్, తహసీల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్,వస్ చైర్మన్‌షాహేద్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ ...

తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 101 మంది లబ్ధిదారులకు సోమవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మన ప్రాంత నాయకుడు కావడం మనకు ఎంతో అదృష్టమని, మన ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కంటే అన్ని రకాలుగా ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మనమంతా కృతజ్ఞతలు తెలుపాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఇబ్రహీం, వైస్ చైర్మన్ షాహేద్, నాయకులు ఆనంద్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌గౌడ్

ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌గౌడ్ అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 21వవార్డు శేషాద్రినగర్‌లో పరిసరాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈనెల9వరకు నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలపైఅవగాహన కల్పించారు.చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిల్వ ఉండచకుండా చూడాలని సూచించారు. అలాగేవార్డులో శ్రమదానం నిర్వహించారు.పిచ్చిమొక్కలను తొలగించారు. శ్రీసత్యసాయి విద్యాలయంలోవిద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, వార్డు ఆఫిసర్ ప్రణీత్ పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకంపై ఏనుగొండ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలను అబ్జర్వర్ ఆశోక్‌తో కలిసి కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షించారు. 43వ వార్డు, 42వ వార్డులోని జగ్జీవన్‌రాంనగర్‌లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు.

బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బాలానగర్,ఆగస్టు05 ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాలలో సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. బాలానగర్ మండలంలోని బోడజానంపేట గేటు నుండి నామ్యతండా వరకు 2 కోట్ల 30 లక్షలతో నిర్మించబోయే బిటి రోడ్డుకు, 1 కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించబోయే ఉడిత్యాల రోడ్డు నుండి మాచారం వరకు బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్వచ్ఛందనం పచ్చదనం కార్య క్రమంలో భాగంగా గుండేడు గ్రామంలో బాలానగర్ మండల కేంద్రంలోని సాధు వెంకట్‌రెడ్డి వెంచర్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మొక్కలు నాటారు. బాలానగర్ నుండి ఉడిత్యాల రోడ్డుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా స్వచ్ఛదనం.. పచ్చదనం

ఉప్పునుంతల,ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛందంగా ముందుకొచ్చి పచ్చదనంగా ఉండేలా చేయాలని ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం సోమవారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ప్రారంభించారు. ఈనెల 9 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన సోమవారం గ్రామాలలో గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో ర్యాలీలు, శ్రమదానం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా కూడలి ప్రాంతంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి నాగేందర్,ఎంపిడిఓ మోహన్‌లాల్, మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తాలూకా అధ్యక్షులు మల్లయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడికార్యకర్తలు, వైద్యసిబ్బంది, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

వెల్టూరులో: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్టూరు గ్రామంలో మొదటిరోజైన సోమవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం, శ్రమదానం కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా చేపట్టారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, మాజీ సర్పంచ్‌లు గుండెమోని లింగమయ్య యాదవ్, రాగివేణుగోపాల్‌రెడ్డి, బూషిరాజు మల్లయ్య, గొస్కె బాలరాజు, గుద్దటి బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, గ్రామస్తులు పంచాయతీ, విద్యా వైద్య, విద్యుత్‌శాఖ, అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా దేవదారికుంటతండా,జిప్తి సదగోడులో ర్యాలీలు నిర్వహించి, శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలోఎంపిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా,పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు చందు, అల్లాజీ, అంగన్‌వాడి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు ఆగష్టు 5 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలునిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ శేషు మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో ఉన్నటువంటి పాత సామాన్లు నీరు నిలువ ఉన్నట్లయితే వాటిని పారబోయాలని అదేవిధంగా ఇంటి ముందర, పరిసర ప్రాంతాల్లో రోడ్లపైన,నీటి గుంతలను మట్టితో పూడ్చివేసి మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని తద్వారా ఈగలు దోమలునివారణ చేసుకున్నట్లయితే మనందరం కూడా ఆరోగ్యంగా ఉంటామని అదేవిధంగా ఈ వర్షాకాలంలో స్వచ్ఛమైన నీరు తాగడంవలనకలరా,టైఫాయిడ్ లాంటి రోగాలను కూడా నివారించవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వనంరాములు విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌వనంరాములు,గ్రామఇంచార్జ్ సెక్రటరీ శ్యాంసుందర్‌గౌడ్ ఉపాధ్యాయులుదయానంద్ అంగన్వాడీ టీచర్ వసంత, గ్రామ యువకులు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తోమాలపల్లిలో: పెబ్బేరుమండలంతోమాలపల్లి గ్రామంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు గ్రామయువకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని గ్రామపంచాయతీ, పాఠశాల ఆవరణలో గల చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు, గ్రామ పుర విధుల గుండా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నవీన్,మాజీ వార్డ్ మెంబర్ రంగన్నయాదవ్, అశోక్, శ్రీనివాసులు, బక్కన్న, విష్ణు యాదవ్, అంగన్వాడీ టీచర్ విమల, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత ఆగష్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సందర్భంగా పట్టణంలో మహిళలు భారీ ఎత్తున బోనాల తో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి మహిళలు అధికారులు పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తూ ఆయా ఏరియాలలో ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రత పాటించారు. వర్షాకాలం సీజన్లో ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ,మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప డిపిఓ ,తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు ,మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి వీరితోపాటు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెటిదొడ్డి, ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వివిధ అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం పచ్చదనం కెటిదొడ్డి గ్రామంలో సోమవారం కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్థానిక నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, యువకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇంటి స్థాయిలో పాఠశాలల్లో పరిశుభ్రత, మొక్కలు నాటడం, వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం, వీధులు, ప్రజా ప్రదేశాలను శుభ్రపరచడంతో పాటు,ప్రజా సంస్థలు,పాఠశాలలు, అంగన్‌వాడి, పిహెచ్‌సిలు,బస్టాపులుమొదలైన వాటిని శుభ్రపరచాలని అన్నారు.

చీపురు పట్టి శ్రమదానం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

మొక్కలు నాటి నీరు పోస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

శుభ్రత సురక్షితం....ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజల ద్వారా శ్రమదానం వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోతే, లేనివారిని గుర్తించి పూర్తి చేయాలని, ప్రతిరోజు క్లోరినేషన్ చేయడం, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేసి ప్రజలకు ఎలాంటి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. అంతేకాకుండా మన గ్రామం శుభ్రంగా ఉంటే మనం కూడా సురక్షితంగా ఉంటామని అన్నారు. ఈ కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.విష్ణువిత్తుడు, కె.హనుమంతు, ఆర్.ఉరుకుందు, కె.తిరుపతి, బి. కొండరాయ్‌గ్రామపెద్దలు చిన్నరాములుగౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్,ఆగష్టు 5,ప్రభాతవార్త: సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గ్రామాలు,పట్టణాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్‌తో పాటు మండల పరిషత్ అధికారి,మండల పంచాయతీ అధికారి,వైద్య ఆరోగ్య, వ్యవసాయ, పశుసం వర్ధకశాఖల అధికారుల్ని జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్పెషలాఫీ సర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తొలిరోజైన సోమవారం స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా నిర్వహించారు.ఇందులో భాగంగా భూత్పూర్ మున్సిపల్ పట్టణంలోని పదోవార్డులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ సురేందర్‌రెడ్డిలు స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పదోవార్డులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, గద్దం ప్రేమ్,గద్దం రాములు,సత్తూర్ సురేష్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య, భీమస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు లిక్కి విజయ్‌గౌడ్, బజార్ పరుశురాం పాల్గొన్నారు.మండల తహసిల్దార్ రాజు యు వెల్కిచర్ల,మద్ది గట్ల,భట్టుపల్లిలలో స్వచ్ఛదనం..స్వచ్ఛదనం కార్యక్రమం నిర్వహించగా, ఎంపీఓ శ్రీదేవి కొత్తమొల్గరలో స్థానిక ప్రజాప్రతి నిధులు,ఆరోగ్య అధికారులు,సిబ్బంధి,విద్యార్థులతో కలసి పరిశుభ్రత,పచ్చదనం గురించి తెలిపే నినాదాలతో కొత్త మొల్గరలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఎంపిఓగా కొత్తగా గ్రామానికి వచ్చిన ఎంపీఓ శ్రీదేవిని స్థానిక మాజీ సర్పంచి వేణుగోపాల్ ఇతర నాయకులు శాలువ,పూలమాలలతో సన్మానించారు.తొలిరోజు స్వచ్ఛదనంలో భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో స్పెషలాఫీసర్లు, అధికారులు,సిబ్బంధితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.మద్దిగట్లలో జరిగిన స్వచ్ఛదనం..పచ్చదనంలో తహసిల్దార్ రాజు యు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసిల్దార్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అందజేసిన టార్పాలిన్ల పంచాయతీ సెక్రటరీలకు అందజేశారు.

స్వచ్ఛదనం పచ్చదనంతో ఆరోగ్యం, సంతోషం

● స్పెషల్ ఆఫీసర్, మహబూబ్‌నగర్ డీఈఓ రవిందర్ ● విద్యాశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 05 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం మొదటి రోజు కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్ పద్మావతి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది పనితీరును ప్రశంసించారు. అందరు కలసి స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి స్వచ్ఛదనం పచ్చదనం స్పెషల్ ఆఫీసర్,జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడుతూకార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బోధించాలన్నారు. రోగాలు రాకుండా ఉండడానికి మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షపునీరు వృధాగా పడి ఉన్న డబ్బాలలో, ఖాళీ స్టోరేజ్ ట్యాంక్ తెరిచి ఉండడంవల్ల అక్కడ దోమలు పెరిగిమలేరియా, డెంగ్యూవంటి వ్యాధులు వ్యాపిస్తాయని, వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, నీటిని వృధా చేయరాదని అన్నారు. కాలనీలోని ఖాళీ స్థలాల్లో పార్కులో నీడను ఇచ్చే చెట్లు,పండ్ల చెట్లు పూల చెట్లను పెంచాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలను అన్నింటిని విజయవంతం చేయాలని చెప్పారు. అనంతరం పద్మావతి కాలనీలో విద్యార్థులందరు ర్యాలీగా వెళ్లి కాలనీ వాసులకు అవగాహన కలిగించాలని తెలిపారు. కార్యక్రమానికి వార్డు ఆఫీసర్ తెలుగు రఘు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బి. వెంకటరాఘవ, జవాన్ శ్రీ సిరాజ్, యూత్ ప్రెసిడెంట్లు రాజు,బాలకిష్టమ్మ, ఆంజనేయులు,అంగన్‌వాడి టీచర్లు స్వప్న, లక్ష్మిదేవి, ఆశా వర్కర్లు భారతి, చెన్నమ్మ, రిసోర్స్ పర్సన్ సంధ్యారాణి, మండల మహిళా సభ్యులు నాగజ్యోతి, లక్ష్మి, శంకరమ్మ,యూనివర్సిల్ స్కూల్ ఉపాధ్యాయులు,సెయింట్ మేరీస్ విద్యాలయ ప్రిన్సిపాల్ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న డీఈఓ రవిందర్, కౌన్సిలర్, విద్యార్థులు

స్వచ్ఛదనం పచ్చదనం.. పక్కాగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

వేయరాదని కలెక్టర్ అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వాడకం చేయవద్దని, ప్లాస్టిక్ కవర్‌లు వాడకుండా షాప్‌ల నుండి క్లాత్ బ్యాగులు వాడాలని అన్నారు. జన్మదినం, పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్‌ల సందర్భంగా మొక్కను నాటాలని, చెట్లు తిరిగి ఆక్సిజన్‌తో మన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం ప్రతి 3వ శనివారం కూడా నిర్వహించాలని అన్నారు. అంగన్‌వాడిలో పిల్లలకు స్నానం చేయడం, గోర్లు కత్తిరించడం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత నేర్పించాలని, వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్, మెప్మా స్వయంసహాయక మహిళా సంఘసభ్యులు, అంగన్‌వాడి, ఆశా మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి కేజీబీవీ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం...

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాలన్నారు. కేజీబీవీకి సరుకులు అందించే సరుకుల నాణ్యత లేకుంటే అట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ జాబితాలో పెట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కేజీబీవీలోని ప్రతి రూమును కలియ తిరుగుతూ వంట సామాగ్రి నిత్యవసర సరుకులను పరిశీలించారు. 9,10వ తరగతుల విద్యార్థుల తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి బోధన వసతులపై ఆరా తీశారు. విద్యార్థులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందించి అక్కడే ఉన్న అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఏదైన సమస్యలు ఉంటే తన నెంబరుకు మెసేజ్ రూపంలో అందజేయాలని విద్యార్థులకు కలెక్టర్ తన నెంబరును అందించారు అంతకు ముందు కొల్లాపూర్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకొని విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి భరోసా కల్పించారు. పరిస్థితిని పరిశీలించుటకై వారం రోజుల్లో తిరిగి సందర్శించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈఓ గోవిందరాజులు, డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ నాగరాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

కార్మిక సమస్యలపై